ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

# జానపదుల జలతారు వెన్నెల జాలాది

డా. మెండా దేవానంద్ కుమార్
MA.,MA.,BEd.,MEd.,NET.,Mphil.,PhD.
తెలుగు శాఖాధ్యక్షులు,డా. లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ,డిగ్రీ కళాశాల, మైలవరం

Article Received: 17/12/2024 Article Accepted: 19/01/2025 Published Online: 20/01/2025
DOI:10.53414/Sahithyatharangini.2025.2101

**1.0. ఉపోద్ఘాతం :**

20వ శతాబ్ది ఉత్తరార్ధంలో ఆంధ్రదేశమున పెనుమార్పులు సంభవించాయి. ఆంగ్లేయ పాలన అస్తమించే సమయానికి అస్పృశ్యత తగ్గుముఖం పట్టింది. అలగా జనంగా బతుకీడుస్తున్న దళిత ప్రజలు చదువుకొంటు, శుద్ధి శుభ్రం అలవర్చుకున్నారు. గుడిలో, బడిలో, సమాజంలో హేళనలు కనుమరుగై అభినందనలతో కూడిన ప్రోత్సాహం లభించడంతో పిల్లలు కూనిరాగాలు తీస్తూ పల్లె పరిమళాలతో పదకవితలను కూర్చి వాగ్గేయకారులుగా పేరు పొందారు. నల్లగా ఉండుటవల్ల చిన్నతనం వివక్షకు గురైన, అక్షర యజ్ఞం చేసిన పాటల సూర్యుడు జానపద జాబిలి జాలాది రాజారావు. గేయ రచయితగా సినిమా పరిశ్రమతో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని విశ్లేషణాత్మక పద్ధతి ద్వార పరిశోధన చేసి, జాలాది కలం నుండి వెలువడిన సినీగేయ సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావడమే ఈ వ్యాస ముఖ్యోద్దేశం.

**కీలకాంశాలు:** ఆంధ్రదేశము, దళిత ప్రజలు, హేళనలు, సినిమా పరిశ్రమ

**2.0. బాల్యం :**

కళాప్రపూర్ణ జాలాదిరాజారావు 1932 ఆగస్టు 9న కృష్ణాజిల్లా గుడివాడ మండలం దొండపాడులో జన్మించారు .ఆయన తండ్రి జాలాది ఇమ్మానియేల్ కృష్ణా జిల్లా బోర్డుసభ్యునిగా ఉండేవారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని పలుమార్లు జైలుకు వెళ్లారు. తండ్రి అడుగుజాడల్లో కొడుకు రాజారావు నడిచారు. హైస్కూల్ చదివేటప్పుడు 13ఏళ్ళ వయస్సులోనే మారువేషాలు వేసి అజ్ఞాతంలో ఉన్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య తదితర జాతీయ నాయకులకు కొరియర్ గా పనిచేసారు. బాల్యం నుండి పాటలు పాడటం, రాయడం సాధన చేశారు. "మానవుడు ఏనాడూ మాటలాడటం మొదలు పెట్టాడో, ఏనాడు తన మనస్సులోని భావాలను వెల్లడించడానికి ఒక లయను కూర్చుకున్నాడో ఆ రోజే పాట పుట్టింది. అందులోనే తన బాధ సంతోషం వెతుక్కున్నాడు."1 పుట్టినప్పుడే తల్లి అనారోగ్యంపాలు కావడంతో బంధువులు హేళన చేసేవారు .అదే తనలో పట్టుదలను పెంచి ఏదో సాధించాలనే తపన పుట్టిందంటారు.

**3.0. వివాహం, ఉద్యోగం :**

1957లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆగ్నేసమ్మను జాలాది రాజారావు వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు సంతానం. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా తొలుత కృష్ణాజిల్లాలో ఒక పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ గా పనిచేశారు. కానీ అక్కడ రాజకీయాలు తట్టుకోలేక 1968 లో ఉద్యోగం మానేశారు.

**4.0.మద్రాస్ సిని పరిశ్రమతో పరిచయం :**

“తెలుగు భాషలో వాడే దేశ్యపదాలు జానపద భాషకు ఆయువుపట్టు. తరతరాల నుంచి తెలుగు భాషకు జీవనాడిగా ఉండే అచ్చతెలుగు పదాలు జానపద భాషకు మూలస్థంభాలు”**2** జాలాదికి తెలుగు భాష పై ఎంతో మమకారం ఉండేది అందువల్లనే ఆయన ఒక తపస్సు చేసినట్టుగా తెలుగు భాషపై అధికారం సంపాదించారు. ఆంగ్లేయులను ఎదిరించడానికి కలానికి మించిన ఆయుధం లేదు అనే ఉద్దేశంతో ఆయన ప్రజలను చైతన్యవంతులను చేసే కవిత,నాటకాలు, నాటికలు రాసారు. అప్పట్లో ఆయన కలంలో ఆవేశ సందేశం తొంగిచూసేది. నాటకాలు,తెలుగు భాష పై మంచి పట్టు ఉన్న జాలదిని స్నేహితుల ప్రోద్బలంతో మద్రాస్ వెళ్ళి స్వశక్తితో సంపాదించిన జానపద గేయ సాహిత్యాన్ని పరీక్షించుకున్నారు.

నటుడు కైకాల సత్యనారాయణ, సినిమాటోగ్రాఫర్ వి.ఎస్.ఆర్.స్వామి వీరంతా ఆయన స్నేహితులు. అక్కినేని అన్న కుమారుడైన అక్కినేని వెంకటరత్నం క్లోజ్ ఫ్రెండ్ .వీరే జాలాదిని నాడు మద్రాసు అనబడే నేటి చెన్నైకి పిలిపించారు. దర్శకుడు శ్రీ పి. చంద్రశేఖర రెడ్డి గారు ‘పల్లెసీమ’సినిమాలో తొలిపాట రాసే అవకాశం జాలాది రాజారావుకి ఇచ్చారు. మద్రాస్ గదిలో వాన కురిసిన ఒక రాత్రి చూరు నుంచి కారే చప్పుళ్లను విని రాసిన పాటే జాలాదికి తొలి సినిమా పాట అయ్యింది.

చూరట్టుకు జారతాది చిట్టుక్కు
చిట్టుక్కు వాన చుక్క
గుండెల్నికుదిపెస్తది గతుక్కు
గతుక్కు ఏందేనక్క
కిటికిలో ఏదో మెరిసి
ఎదురుగా రమ్మంటాది
తొంగి చూడబోతే
వొళ్ళంతా తడిమేస్తది....

అంటూ పల్లెల్లో సహజంగా వాడే పదబంధాలను విరివిగా జాలాది వాడారు. కొంత ప్రకృతిలో కలం ముంచాడు. కొంత పలుకుబడిలో పాళీని అద్దాడు, కొంత సంస్కృతిని మన్నులా అందుకుని నుదుటికి పూసుకున్నాడ . అతను కొంత ఈ నేల పాడే పాటను తానూ పాడాడు .ఆ పాటలో బైరాగి తత్త్వం ఉంది. ఆ పాటలో జానపదుల శృంగారం ఉందని అందరూ ‘జాలాది’ అన్నారు . ప్రేక్షకులు ఈ పాటను తమ మదిలో పది కాలాలు గుర్తుండేలా చేసింది.

తొలి పాట ‘పల్లెసీమ’లో హిట్ అయితే మలిపాట ‘చల్ మోహనరంగ’లో సూపర్ హిట్ అయ్యింది .కృష్ణ నటించిన ఈ పాట రేడియోలో అత్యధికులు కోరిన పాటగా, ఆల్

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

ఇండియా రేడియోలో రికార్డులు సృష్టించింది. జాలాది రాజారావు అనే పూర్తి పేరుకాక ఇంటి పేరుతో జాలాదిగా ప్రసిద్ధి పొందారు. జాలాది తన గీతాలలో వాడే కవి సమయాలు వైవిధ్యభరితం. పల్లె పలుకుబడులు, మాండలికాలు ప్రత్యేకం అనిపిస్తుంది .జాలాది మాత్రమే రాయగలడు ఈ పాట అనే సందర్భం వచ్చినప్పుడే ఆయన కలానికి ఆహ్వానంఅందుతున్నదా? అనిపిస్తుంది.

**5.0. తెలుగు చిత్రాల కోసం జాలాది రాసిన ప్రసిద్ధ పాటలు :**

| సంవత్సరం | సినిమా | పాటలు |
|---|---|---|
| 1976 | పల్లె సీమ | "చురట్టుకు జరతాది సిటుక్కు సీటుక్కు" |
| 1976 | దేవుడే గెలిచాడు | "ఈ కాలం పడి కలలు బ్రతకాలని" |
| 1978 | చల్ మోహన్ రంగ | "గల్లు గల్లున కలి గజ్జెలు" |
| 1978 | పట్నవాసం | "చేసేది పట్టనవాసం మేసేది పల్లెల గ్రాసం" |
| 1978 | ప్రాణం ఖరీదు | "ఏతమేసి తోడినా ఏరు ఎండదు" |
| 1979 | కోటాల రాయుడు | "ఒక నెలవంక చిరు గోరువంక" |
| 1979 | తూర్పు వెల్లే రైలు | "సందెపొద్దు అందాలున్న చిన్నది" |
| 1982 | గృహ ప్రవేశం | "అభినవ శశిరేఖవో" |
| 1986 | రేపాటి పౌరులు | "మాతృ దేవోభవ తల్లి తండ్రులార" |

**6.0 అవార్డులు మరియు విజయాలు :**

- 1957లో 'కారు మేఘాలు' నాటకానికి విజయవాడ కల్చరల్ అసోసియేషన్ నుండి ఉత్తమ రచయిత అవార్డు.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

- 1970 లో ట్విన్ సిటీస్ కల్చరల్ అవార్డ్ మరియు హైదరాబాద్ ఫిల్మ్ ఫేర్ అవార్డ్ లభించింది.
- 1987 లో మద్రాసు కళాసాగర్ అవార్డును ప్రదానం చేశారు1987 .లో హైదరాబాద్ సినీ హెరాల్డ్ అవార్డును ప్రదానం.
- 1990లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డు ఎర్ర మందారం సినిమాలో “యలో యల ఉయ్యాల” గేయానికి లభించింది.
- 1991లో ఏలూరు ప్రభు చిత్ర ఆర్ట్స్ అసోసియేషన్ వారు ‘నవరస కవి సామ్రాట్’ బిరుదును ఇచ్చారు.
- ‘పుణ్య భూమి నా దేశం నమోనమామి’ పాటకు ‘కళాసాగర్’ అనే టైటిల్ పెట్టారు.
- 1990 - 91మరియు 1993-1994 AP ఫిల్మ్ అండ్ టీవీ కమిటీ సభ్యులుగా పని చేసారు.
- ఆంధ్ర విశ్వవిద్యాలయం 2008లో కళాప్రపూర్ణ అవార్డుతో సత్కరించారు . తెలుగు చిత్ర పరిశ్రమ టాలీవుడ్ లో అత్యున్నత పురస్కారం నంది అవార్డు 1991 ఉత్తమ గీత రచయిత ‘ఎర్రమందారం’లో పాట .‘కన్ను తెరిస్తే ఉయ్యాలా ...కన్ను మూస్తే మొయ్యాలా’ అని రెండు ముక్కల్లో జీవిత పరమార్థాన్ని తేల్చి చెప్పిన జాలదిని నంది అవార్డు వరించింది.
- మేజర్ చంద్రకాంత్ (1993) సినిమాలో ‘పుణ్యభూమి నా దేశం నమో నమామి’ పాట జాలాదిని
విశ్వ విఖ్యాతం చేసింది.

పుణ్యభూమి నాదేశం నమో నమామి
పుణ్యభూమి నాదేశం సదా స్మరామి
పుణ్యభూమి నాదేశం నమో నమామి
ధన్య భూమి నాదేశం సదా స్మరామి
నన్ను కన్న నాదేశం నమో నమామి
అన్నపూర్ణ నాదేశం సదా స్మరామి
మహామహుల కన్నతల్లి నాదేశం.
మహెూజ్వలిత చరిత కన్న భాగ్యోదయ దేశం,నా దేశం
పుణ్యభూమి నాదేశం నమోనమామి
ధన్య భూమి నాదేశం సదాస్మరామి

జాలాది తన మూడు దశాబ్దాల గేయ ప్రస్థానంలో చైతన్యవంతమైన గీతాలతో పాటు కమర్షియల్ గీతాలు కూడా రాశారు. కోసం క్రీస్తుఏసు ప్రత్యేక కీర్తనలు రాశారు. సాయి బాబా భక్తులకు కానుకగా ‘లేలే బాబా నిదుర లేవయ్యా ఏలే స్వామి మేలుకోవయ్యా’ పాట రాసి ఇచ్చారు . పుణ్యభూమి నా దేశం’ పాటకు జాతీయ స్థాయి అవార్డు రాలేదన్న చిన్న అసంతృప్తి ఉంది.

చంద్రునికి శుక్ల పక్షం, కృష్ణ పక్షం ఉనట్టు ప్రతి సినీ కవి వెలిగే సమయం ఒకటి వస్తుంది. జాలాదికి కూడా అలాంటి సమయం వచ్చింది. జాలాదిని ‘సినిమా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

వేమన'ను చేసిన పాట ఒకటి ఉంది. ఆ పాట ఆయనకు శాశ్వత కీర్తి సంపాదించి పెట్టింది. భారతీయ తత్వాన్ని ఇంత సులువైన పదాల్లో చెప్పడం జాలాదికి మాత్రమే సాధ్యం అని రుజువు చేసింది. 'ప్రాణం ఖరీదు'లో ఆయన రాసిన ఆ పాటలో 'పలుపుతాడు మెడకేస్తే పాడె ఆవురా. పసుపుతాడు ముడులేస్తే ఆడదాయేరా' రెండు తాడులే కానీ విలువలో ఉన్న తేడాను ఎంతో ఆర్తితో వివరించారు.

**7.0. శ్లేష ప్రయోగాలు :**

అనేక అర్థములు వచ్చునట్లుగా వాక్యములందు శబ్దములను కూర్చటను శ్లేష అంటారు. జాలాది పాటల్లో ఈ ప్రయోగాలూ కోకొల్లలు.

- 'పసుపుతాడు ముడులేస్తే ఆడదాయేరా'
- 'అందరూనడిచొచ్చే తోవ ఒక్కటే...
- 'చీము నెత్తురులు పారే తూము ఒక్కటే'
- 'యాతమేసి తోడినా ఏరు ఎండదు'
- 'పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు'

అని జన్మసమానత్వం చెప్పడానికి ఆయన ఉయోగించిన శ్లేషకు ఇప్పటి వరకూ సరి సమాన పాట లేదు. గుర్తుకొచ్చిందా పల్లవి? తప్ప ఎవరు రాయగలరు? జాలాది ఎన్నో క్లాసిక్స్ రాశారు. కాని వాటికి ఆ సమయాన రావలసిన అవార్డులు రాలేదు. ప్రేక్షకుల రివార్డులు తప్ప .జాలాదికి పనిని వెతుక్కుంటూ వెళ్లడం తెలియదు. పని తనను వెతుక్కుంటూ వస్తేనే పని చేశారు. సగటు సినిమా రాజకీయాలు ఆయనకు తెలియవు. ముక్కుపట్టుకుంటే తుర్రుమనే ఈ ప్రాణం కోసం పెనుగులాట ఎందుకు అన్న భావతో 'ప్రాణం ఖరీదు' సినిమాలో అద్భుతమైన పాట రాశారు.

యాతమేసి తోడినా ఏరు ఎండదు
పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదూ
దేవుడి గుడిలోదైనా పూరి గుడిశ లోదైనా
గాలి ఇసిరి కొడితే ఆ ...దీపముండదు "యాతమేసి తోడినా"
పలుపు తాడు మెడకేస్తే పాడి ఆవురా
పసుపు తాడు ముడులేస్తే ఆడదాయె రా
కుడితి నీళ్ళు పోసినా అది పాలు కుడుపుతాదీ
కడుపు కోత కోసినా అది మనిషి కే జన్మ ఇత్తాదీ
బొడ్డు పేగు తెగిపడ్డా రోజు తలుసుకో
గొడ్డు కాదు ఆడదనే నిజం తెలుసుకో "యాతమేసి తోడినా"
అందరూ నడిసొచ్చిన తోవ ఒక్కటే
సీము నెత్తురులు పారే తూము ఒక్కటే
మేడ మిద్దెలో ఉన్నా.. సెట్టునీడ తొంగున్నా...
నిదర ముదర పడినాకా పాడె ఒక్కటే వల్లకా ...
కూత నేర్చినోడి కులం కోకిలంట రా..
ఆకలేసి అరిసినోళ్ళు కాకులంట రా... "యాతమేసి తోడినా"

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-1, (Jan-Mar), 2025

ఈ పాటకు అనూహ్యమైన రీతిలో గుర్తింపు వచ్చింది . పలుపుతాడు మెడకేస్తే పాడి ఆవురా .పసుపుతాడు ముడులేస్తే ఆడదాయెరా' రెండు తాడులే కానీ విలువలో ఉన్న తేడాను ఎంతో అనుభవంతో, ఆర్తితో వివరించారు.

**8.0. మోహన్ బాబుతో పరిచయం:**

మోహన్ బాబు సినిమాలకు ఎక్కువ పాటలు రాశారు. అల్లుడుగారు' ,'చిట్టెమ్మ మొగుడు' ,'మేజర్ చంద్రకాంత్', ఈ సినిమాలలో మోహన్ బాబు జాలాది చేత పాటలు రాయించారు .'మేజర్ చంద్రకాంత్' సినిమా కోసం జాలాది రాసిన దేశభక్తి గీతం తెలుగువారి శాశ్వత దేశభక్తి గీతంగా మారి ఆగస్టు పదిహేనున వాడవాడన మారుమోగే పాట అయ్యింది.

**9.0. జాలాది అస్తమయం:**

బతుకు బండెళ్లిపోతోంది చెల్లెలా...పుణ్యభూమి నాదేశం నమోనమామి' అని మేజర్ చంద్రకాంత్ పాటతో భారతీయుడి హృదయంలో ఉత్సాహాన్ని , పౌరుషాన్ని నింపిన సినీగేయ రచయిత జాలాది రాజారావు(79) 2011 శుక్రవారంనాడు విశాఖలో దివికేగారు. అభిమానులను శోఖసముద్రంలో మునిగిపోయారు.

**10.0. ముగింపు :**

తెలుగు సినీ సాహిత్యంలో తనదైన ప్రత్యేకతను సంపాదించుకున్నారు. మేజర్ చంద్రకాంత్ సినిమాలో 'సుఖీభవ సుమంగళీ..' పాట కూడా ఎంతో ఆకట్టుకుంది.సూరట్టుకు జారుతాది సీతుక్కు సీతుక్కు వానసుక్క అంటూ జానపద పరిమళాలను గుప్పించారు. సినిమాల్లో ప్రవేశించిన తొలినాళ్లలో 'జానపద జాలాది' అని పిలిచేవారు. తెలుగు సాహిత్యంలో జానపదాల నడకలు వేరు. దాని సొగసులు వేరు. ద్వంద అర్థాలలోని అందం వేరు. ఆ భావాలలోని అల్లరి వేరు. అలాంటి విలక్షణమైన జానపదాలకు తెలుగు సినిమాలలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. కథ ఏదైనా ఏదో ఒక సందర్భంలో జానపద గీతానికి స్థానం ఇవ్వడమనేది చాలా కాలంగా వస్తోంది. అప్పటివరకూ ప్రేక్షకుడుకి ఉన్న మూడ్ ను మార్చేసే శక్తి జానపదానికి ఉంది. ప్రేక్షకుల మనసులకి ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని అందించే మంత్రంలా జానపద గీతాలు పనిచేస్తాయి. ఆ పనిని జాలాది చక్కగా చేశారు.

**11.0. పాద సూచికలు:**

1. తెలుగులో ప్రక్రియా వైవిధ్యం, డా .జో.వెం.సత్యవాణి, పుట సంఖ్య – 24
2. ఆంధ్రుల జాన పద విజ్ఞానం, డా .ఆర్వీయస్, సుందరం, పుట సంఖ్య - 219

**ఆధార గ్రంథాలు:**

డా .ఆర్వీయస్ సుందరం, ఆంధ్రుల జాన పద విజ్ఞానం, సాహిత్య అకాడమి, హైదరాబాదు.1983
డా .జో.వెం.సత్యవాణి, తెలుగులో ప్రక్రియా వైవిధ్యం, తెలుగు అకాడమి, హైదరాబాదు –.1983
డా .ఎస్ .జయప్రకాశ్, పరిశోధన విధానం, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాదు-.2005